# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పెద్దపల్లి



పెద్దపల్లి నవంబర్ 28(వృదయం ప్రతినిధి) : ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యాఖ అధికారి డాక్టర్ వి వాణిశ్రీ గారు పెద్దపల్లి పట్టణం లో రీనివల్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రైవేట్ ఆసుపత్రులను సాయి వంశీ హాస్పిటల్, ప్రణీత్ పిల్లల హాస్పిటల్ మరియు శ్రీ రాజ రాజేశ్వరి డయాగ్నొస్టిక్ లను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రికార్డ్స్, రిపోర్ట్స్ మరియు కేసు చీట్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ రూల్స్ ప్రకారం నిర్వహించాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లో నమోదు అయిన ప్రకారం బెడ్ స్ట్రెంత్ ఉండాలి అని, లేనిచో బయో మెడికల్ వేస్టేజ్ ఎక్కువ వస్తుంది, సరి పోయే స్టాఫ్ ఉండదు మరియు నిబంధనలకు విరుద్ధము, అట్టి వాటి పైన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. సిబ్బందికి కంటిన్యూ యింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని సూచించారు. టారిఫ్ బోర్డు లోని ధరల ప్రకారం ఫీజు తీసుకోవాలి అని అన్నారు. రెన్యువల్ తేది కి 3 నెలల ముందే దరఖాస్తు సమర్పించాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ఆరోగ్య ఫెసిలిటీస్ నడుపకూడదు అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేని వాటికి పెనాల్టీ విధించ బడును అని అన్నారు.

# విలువలతో కూడిన జీవనమే పురోగతికి మార్గం

## మండల విద్యాధికారి సురేందర్

## ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




పెద్దపల్లి నవంబర్ 26(వృదయం ప్రతినిధి) జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్,మాజీ ఎంఈఓ డానియల్,జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని,మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సురేందర్ హితవు పలికారు.

శాస్త్రీయ దృక్పథంతోనే మంచి పౌరులుగా ఎదగడం,పురోగతి సాధ్యమవుతుందని డానియల్ స్పష్టం చేశారు,అలాగే శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని లక్ష్మణ్ సూచించారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మంథని జిహెచ్ఎస్ తెలుగు మీడియం,అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్,ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని,జిల్లా విద్యార్థులు,ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం,సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,జేవీవీ సభ్యులు షకీల్,జై.శ్రీ విష్ణు,స్వామి,ఎండి.రహీం,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం

## పాత్రికేయుడు షఫీ కి 50వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి అడ్లూరి



జగిత్యాల, నవంబర్ 28:( వృదయం విలేఖరి ) జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు. ఆసుపత్రి బిల్లు ను కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పాత్రికేయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సీనియర్ పాత్రికేయులు పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్, ప్రదీప్, వంశీ, రాజేష్, నారాయణరెడ్డి, మారుతి, లక్ష్మణ్, సామ మహేష్, సట్ట శ్రీనివాస్ ఫజల్, ఇక్రమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది...



జగిత్యాల నవంబర్ 28 (వృదయం ప్రతినిధి) గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట) రియాద్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్థివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమన్నారు మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలన్నారు తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుందని గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత




పెద్దపల్లి నవంబర్ 28(వృదయం ప్రతినిధి) శుక్రవారం పెద్ద కాల్వలలోని మస్జిద్ ఆవరణలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలోబాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త దయా అరుణ అన్నారు. బాల్య వివాహల నిషేధ చట్టం- 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సం" లోపు ఆడపిల్లలకు,21సం" లోపు మగపిల్లలకు వివాహాలు చేయటం చట్ట రీత్యా నేరం, బాల్య వివాహనికి అనుమతినిచ్చిన,వివాహాన్ని నిర్వహించిన, జరగటానికి సహకరించిన బాల్య వివాహానికి హాజరైన వారందరూ నిందితులుగానే పరిగణించబడతారు. ఈ నేరానికి గాను సెక్షన్9,10,11,(1) మరియు13(10), ప్రకారం గరిష్టంగా 2 సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి మరియు బెయిల్ లభించని నేరంలిఅని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098, 112, 100 లకు ఉచితంగా ఫోన్ చేసి తెలుపాలని,బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు మహిళల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుచరిత, సమత,యం.డి మోహిన్,యం.డి రహీం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ మతిన్, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ..



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వృదయం ప్రతినిధి), కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి గ్రామ శివాలయ ప్రాంగణంలో మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి పర్యవేక్షణలో బాచుపల్లి మాజీ సర్పంచ్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ (గురు స్వామి) శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా పడి పూజలో అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో, అద్భుత భజన పాటలతో పరిసరాలు మారు మరోగాయి. విశేష అలంకరణతో శబరిమలను తలపించాయి. మహా పడి పూజ అనంతరం స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ మహా పడి పూజ కార్యక్రమంలోకాసాని వీరేష్ ముదిరాజ్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, చిట్ల దివాకర్, కాసాని సుధాకర్ ముదిరాజ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ కరపత్ర ఆవిష్కరణ...



కోరుట్ల నవంబర్ 28 (వృదయం ప్రతినిధి) సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 4 గురువారం నుండి డిసెంబర్ 10 బుధవారం వరకు నిర్వహించబోయే శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ కరపత్రాన్ని కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు అష్టాదశ మహా పురాణ ప్రవచనాల పరంపరలో భాగంగా నాల్గవ కార్యక్రమంగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచనం చెప్పనున్నారు కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాల ఆధ్యాత్మిక బంధువులు స్వయంగా కార్యక్రమానికి వచ్చి లేదా టీవీలో లైవ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ భగవద్గీత కమిటీ చైర్మన్ దొంతుల రాంకిషన్ అన్నదాన కమిటీ కన్వీనర్ గంప శివకుమార్ నిర్వాహకులు వొటారి చిన్నరాజన్న వొడ్నాల రామారావు మంచాల రాజలింగం రాచమడుగు శ్రీనివాసరావు తోకల రమేష్ భోగ శ్రీధర్ కట్కం రంజిత్ రుద్ర సుధాకర్ బాశెట్టి కిషన్ ఎలిమి బుచ్చన్న ఎలగందుల రాజేంద్రప్రసాద్ మేడి లక్ష్మీకాంత్ గుప్త గుండేటి బృగుమహర్షి దొంతుల రమేష్ ఎలిమి శంకర్ గొడ్డుబర్ల చంద్రశేఖర్ శక్కరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి...

## ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





జగిత్యాల నవంబర్ 28 (వృదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్వోలకు ఏఆర్వోలకు ఫేజ్ -2 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలన్నారు నామినేషన్ల స్వీకరణ పరిశీలన అప్పీళ్ళ పరిష్కారం గుర్తుల కేటాయింపు పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు గోడ పత్రాలు ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8 వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియజేయాలన్నారు

అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు జిరాక్స్ కాపీ లు వాడవద్దని వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలని సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డిఓ ను సంప్రదించాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జగిత్యాల ఆర్డీవో మధుసుధన్ జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి రమేష్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం మనోహర్ మదన్ మోహన్ రేవంత్ జిల్లా నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల కోసం జెరియాట్రిక్ వైద్య సేవలు...

## జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి నరేష్





జగిత్యాల నవంబర్ 28 (వృదయం ప్రతినిధి) వయోవృద్ధులు (సీనియర్ సిటిజన్లు ) ప్రత్యేక జెరియాట్రిక్ వైద్య సేవలు కన్సల్టేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి నరేష్ కోరారు శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వయోవృద్ధుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవల కార్యక్రమాలను జిల్లా సంక్షేమాధికారి ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విభాగంలో జెరియాట్రిక్ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు పూర్తి ఆరోగ్య పరిశీలన కౌన్సెలింగ్ ఉంటుందన్నారు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు వినతి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధుల కోసం జెరియాట్రిక్ వార్డులు జిల్లా ప్రభుత్వ అస్పత్రుల్లో ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ లో ఉన్న ప్రభుత్వ జనరల్ అస్పత్రి లో ప్రతి రోజు సీనియర్ సిటిజన్లకు డయాబెటిస్ రక్తపోటు గుండె మూత్రపిండాలు శ్వాసకోశ సమస్యలు పక్షవాతం మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని అలాగే ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ జనరల్ ఆస్పత్రి ఆర్ ఎంవో%జ%విజయ్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రతినిధులు ఎండి యాకూబ్ వెలముల ప్రకాష్ రావు కరుణ రాధ ఎఫ్ఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల టిటిడి కళ్యాణ మండపానికి నిధులివ్వాలి...

**తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోకు వినతి...**
**సానుకూలంగా స్పందించిన టిటిడి ఈఓ...**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడి...**







కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపానికి నిధులివ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కలిసి వినతి చేయగానేసానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు ఈ మేరకు శుక్రవారం విలేఖరులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా దివంగత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన కాలంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారన్నారు తదనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ద్వారా సిఫారసు చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అందజేసినట్లు తెలిపారు దీంతో టీటీడీ ఈవో నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేయగానే సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు

# బీజేపీ పార్టీ లో చేరిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్లు...

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు**







కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలంలో అతి పెద్ద గ్రామలైన తాండ్రియాల్ గంభీర్ పూర్ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు గడీల గంగా ప్రసాద్ గుంటుక మనోహర్ లు శుక్రవారం భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ ఆధ్వర్యంలో పార్టీ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ చెన్నమనేని వికాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర రావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు బద్రి సత్యం ఆనంద్ రెడ్డి జెలందర్ శ్రీను తిరుపతి గంగా మల్లయ్య రాజేష్ లింగమూర్తి సాయిరెడ్డి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి...

**నామినేషన్ల కేంద్రాలను పరిశీలన...**
**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**





కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మేడిపల్లి మండలం కల్వకోట కొండాపూర్ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భసంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటిస్ ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో ఏఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా వివరించారు అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు సమన్వయం చేసుకుంటూ అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంపీడీఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఖజానాలేని కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీలను ఎలా అభివృద్ధి చేస్తుంది...

**బండి సంజయ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యం...**



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పాత్రికేయ మిత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి విచ్చేసి మాట్లాడుతూ అప్పుల ఊబిలో మునిగిపోయామనీ మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ మరి గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తాడో చెప్పాలని రెండు సంవత్సరాల తరువాత స్థానిక సంస్థలకు మోక్షం లభించిందని ఖజానాలో పైసల్ లేవని చెప్పిన సీఎం రేవంత్ మరి గ్రామాలను అభివృద్ధి ఎట్లా చేస్తాడో చెప్పాలన్నారు పైసల్ లేవని సెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ఎట్లా చేస్తదని ప్రశ్నించారు కేంద్రం నుండి వచ్చే నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బండి సంజయ్ ప్రతిధులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి ఫండ్స్ తెచ్చి పల్లెలు అభివృద్ధి చేసే బధ్యత బండి సంజయ్ దే నన్నారు గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజలు గమనించాలని కథలాపూర్ మండలానికి ఇప్పటి వరకు 1.30 కోట్ల రూపాయల (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు మంజూరు చేసిన ఘనత కేంద్ర మంత్రి బండి సంజయ్ కే దక్కుతుందన్నారు మండలంలో 5 బోర్లను ఎంపీ ల్యాండ్ ద్వారా వేయించడం జరిగిందని మండలంలోనీ వివిధ గ్రామాలకు సుమారు 30 లక్షలను కమిన్యూటీ హాల్స్ కు మంజూరు చేసారని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష పీజులను చెల్లించడానికి ముందుకొచ్చిన బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు ఏకగ్రీవం అయ్యే పంచాయతీలకు 10 లక్షల రూపాయలను బండి సంజయ్ ఇవ్వడానికి ముందుకొచ్చారన్నా విషయాన్ని గుర్తు చేశారు పండ్స్ లేని స్థానిక ఎమ్మెల్యే పల్లెలను అభివృద్ధి ఏం ఏం చేస్తాడని ప్రశ్నించారు బండి సంజయ్ ప్రతినిధులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ కథలాపూర్ మహేష్ గాందారి శ్రీనివాస్ నరెడ్ల రవి అల్లొట్ ప్రమోద్ ఆరే శివ మల్యాల శ్రీనివాస్ వీరేందర్ రాజేష్ సురేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలి...

**సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుంది...**
**పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలి...**
**అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్**







జగిత్యాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పురాతన హైస్కూల్ లో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-2026 ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024 -25 కార్యక్రమం శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జిల్లా విద్యాధికారి కె రాము ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం విశిష్ట అతిథిగా రాష్ట్ర ఎస్సీఈఆర్టీ (ఎస్సీఈఆర్టీ) డైరెక్టర్ జి రమేష్ హాజరైనారు అనంతరం విద్యార్థుల నూతన ఆవిష్కరణల తో ఉన్న తరగతి గదులను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 -26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినట్లు తెలిపారు బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగిందని వికసిత భారత్ ప్రధాన అంశాంగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపారు అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ఆది మానవుని కాలం నుండి నేటితరం వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు కనుగొనబడ్డాయి వాళ్ళ ద్వారా మనం కొత్త కొత్త పరికరాలు వాడడానికి కారణం శాస్త్రవేత్తల ఆవిష్కరణలే అని అవి మానవాళికి నిరంతరం ఎంతో ఉపయోగమని పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా ప్రతి బాల శాస్త్రవేత్తలు తయారు చేయాలని తెలిపారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మీరు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మన దేశాన్ని కూడా మంచి పేరు సమాజానికి కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్ని రంగాల్లో మన దేశం ముందు ఉండాలని సూచించారు ఈకార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్లు కొత్త ఆలోచనలకు సంబంధించిన ప్రయోగాలను తీసుకొని రావటం జరిగింది అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో మనం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచ్చేది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకొవాలని ఆకాంక్షించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు అలాగే మంచి మానవ సంబంధాలు కూడా పెంపొందించుకోవాలని హితబోధ చేశారు సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుంది అని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇటువంటి వేదికల ద్వారా అవి ప్రదర్శించేలా చేయాలని అవేంతగానో మానవాళికి ఉపయోగపడతాయని అమెరికాలోమన భారతీయులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని అలాంటి ప్రతిభ ఉన్న వారిని ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్తే మనం కూడా చరిత్రలో నిలిచిపోతామని ఉపాధ్యాయులకు తెలిపారు ఇందులో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు మండల విద్యాధికారులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి...

**ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి...**
**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**







జగిత్యాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) ఎన్నికల సమయంలో అక్రమ నగదు మద్యం ఆయుధాలు వంటి వాటిని తనిఖీ చేసి పట్టుకోవడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని తెలిపారు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి 3 ఎస్ ఎస్ టి 20 ఎఫ్ ఎస్ టి టీంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి ఏమి చేయకూడదు స్పెషల్ టీమ్ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు ప్రత్యేక బృందాల్లో తప్పనిసరిగా మెజిస్ట్రేట్ స్థాయి అధికారి ఒకరు నలుగురు పోలీసు సిబ్బంది అవసరమైతే కెమెరామెన్/వెబ్క్యామ్ సామగ్రి ప్రత్యేక వాహనం ఉంటాయి ఎన్నికల అధికారులు పోలీసులకు వచ్చే సమాచారం పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉంటుంది ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు ఇచ్చే బహుమతులు పంచే డబ్బులు మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు తమ గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలు బూత్లు ఎన్నికల ఏర్పాట్లు ప్రక్రియను వీరు పరిశీలిస్తారని అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు సూచనలు ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు ఫ్లయింగ్ స్కాడ్ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎంసిసి లో ఎఫ్ ఎస్ టి వి ఎస్ టి లు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని వారిని జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. %శ్రీ% ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు రాజకీయ పార్టీల మీటింగ్స్ బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్లు రికార్డు చేయాలని తెలిపారు ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని ఎఫ్ఐఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ కు సమర్పించాలని తెలిపారు ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఫ్లయింగ్ స్కాడ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం మనోహర్ జిల్లా నోడల్ అధికారులు రఘువరన్ మదన్ మోహన్ బి నరేష్ పి నరేష్ రేవంత్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హారిణి జిల్లా ఎన్నికల విభాగం

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...

**ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశా...**
**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య...**
**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం...**
**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**








కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే నియోజకవర్గానికి ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహిస్తుందని కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని సూచించారు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నియోజకవర్గంలో ఒకచోట ఏర్పాటు చేసి పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానన్నారు మళ్లీ రాబోయేది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో అందుకు తగిన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే ప్రభుత్వమని కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గజంగి నందయ్య మాట్లాడుతూ 1981 నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నానని స్వర్గీయ రత్నాకర్ రావు కుటుంబముతో తనకు మంచి సన్నిహిత్యం ఉందని 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తూ సర్పంచిగా పని చేశానని సుమారు 40 సంవత్సరాల తన రాజకీయ జీవితం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశానన్నారు కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ల సహకారంతోనే తనకు ఈ డిసిసి అధ్యక్ష పదవి దక్కిందన్ని విషయాన్ని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కట్టబెట్టిందని తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఇట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేస్తానన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారని అందులో భాగంగానే కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు 42 శాత రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు ఉభయ సభల్లోనూ ఆమోదం పొంది గవర్నర్కు పంపడం జరిగిందని ప్రతిపక్షాలన్నీ కూడా ఇందుకు మద్దతు తెలిపాయని ఇది సాధ్యం కాదని తెలిసి కూడా మద్దతు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గంలో విజయవంతం చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 33 డిసిసి అధ్యక్షుల్లో 60 శాతం బీసీలకు అనగా 16 మందికి డిసిసి అధ్యక్ష పదవులు కట్టబెట్టడం జరిగిందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మంత్రి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇస్తే అట్టి గెలిచిన గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు అందజేస్తామన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఎంఎ నయీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నమ అనిల్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలంలో గుంత తవ్వి ఫ్రీ కాస్ట్ నిర్మాణం...

## ప్రభుత్వ భూమిలో ఎందుకు నిర్మిస్తున్నారంటూ ప్రశ్నించిన డిపో మేనేజర్ మనోహర్

కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కురుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ కు చెందిన శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల కు పసుల చిన్న నర్సయ్య అతని భార్య పసుల వనిత కొడుకు పశువుల నాగరాజు బాగోని మహేందర్ ఆకుల ఆనంద్ పాముల వెంకటరమణ వారందరూ కలిసి టీజీఎస్ఆర్టిసి కోరుట్ల డిపోలోకి అక్రమంగా ప్రవేశించి ప్రభుత్వ స్థలంలో గుంత తది ఫ్రీ కాస్ట్ నిర్మిస్తుండగా డిపో మేనేజర్ నల్లగొండ మనోహర్ వెళ్లి ఆరుగురు వ్యక్తులను ఇట్టి స్థలంలో గుంతలు ఎందుకు తవ్వి ఫ్రీ కాస్ట్ నిర్మిస్తున్నారని ప్రశ్నించాడు ఇట్టి స్థలం మాది ఇక్కడ ఫ్రీ కాస్ట్ నిర్మిస్తున్నాం మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరించారని డిపో మేనేజర్ నల్లగొండ మనోహర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు

# ఏసీబీకి పట్టుబడ్డ తహసీల్దార్



మహబూబాబాద్ ,నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..మహ బూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు. భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్ను కలిశాడు. రూ. 25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా...

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వుదయం ప్రతినిధి), 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారంలో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యూ జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యూ జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్, ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వెల్తీ.ఇన్‌కు రూ.130 కోట్లు సిరీస్–బీ ఫండింగ్



హైదరాబాద్, ,నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, వెల్త్ మేనేజ్మెంట్ నిపుణుల కోసం భారత్‌లోని ప్రముఖ టెక్ ప్లాట్‌ఫామ్ వెల్తీ.ఇన్, బెర్టెల్స్‌మన్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ నేతృత్వంలో సిరీస్ బీ రౌండ్‌లో రూ. 130 కోట్లను సేకరించింది. ఈ రౌండ్‌లో ప్రస్తుత పెట్టుబడిదారులు ఆల్ఫావేవ్ గ్లోబల్, కొత్త పెట్టుబడిదారులు షెపర్డ్స్ హిల్, ప్రముఖ టెక్ వ్యవస్థాపకుల బృందం కూడా పాల్గొన్నారు. ఐఐటీ–ఐఐఎం పూర్వ విద్యార్థులు ఆదిత్య అగర్వాల్, ప్రశాంత్ గుప్తా స్థాపించిన వెల్తీ ప్లాట్‌ఫామ్ నెలవారీ లావాదేవీలలో రూ. 300 కోట్లకు పైగా ప్రాసెస్ చేస్తుంది. వెయ్యికి పైగా పట్టణాలలో లక్షకు పైగా క్లయింట్‌లకు సేవలందిస్తుంది. ఆరు వేలకు పైగా మ్యూచువల్ ఫండ్ పంపిణీదారుల నెట్‌వర్క్‌తో పని చేస్తుంది. ఇది భారతదేశంలో రెండో అతిపెద్ద పంపిణీదారుల నియామక సంస్థగా కూడా అవతరించింది. ప్రతి నెలా 350 కంటే ఎక్కువ మందిని ఆన్‌బోర్డ్ చేస్తోంది. ప్రస్తుతం రూ. 5,000 కోట్ల విలువైన క్లయింట్ ఆస్తులు ప్లాట్‌ఫామ్‌లో నిర్వహించబడుతున్నాయి. వెల్తీ.ఇన్ సిరీస్ ఏ 2022లో ఆల్ఫ్‌వేవ్ గ్లోబల్ నేతృత్వంలో ఉ ంది. గత మూడు సంవత్సరాలలో కంపెనీ ఏయూఎం వ్యాపార వేగవంతమైన విస్తరణకు ఆధారం రూ. 200 కోట్ల నుంచి రూ. 5,000 కోట్లకు పెరిగింది. వెల్తీకి భారతదేశం అంతటా 20 కార్యాలయాలు ఉన్నాయి. బెంగళూరు, ముంబై, హైదరాబాద్, అహ్మదాబాద్, సూరత్, జైపూర్, గురుగ్రామ్, ఢిల్లీ, ఫరీదాబాద్, ఘజియాబాద్, లక్నో, కాన్పూర్, కోల్‌కతా వంటి ప్రధాన నగరాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. 250 పైగా సభ్యుల బృందం మద్దతు ఇస్తుంది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లను, అధునాతన కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలతో శక్తివంతం చేయాలనే వెల్తీ లక్ష్యాన్ని ఈ కొత్త మూలధనం వేగవంతం చేస్తుంది. ఇది భారతీయ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆర్థిక సంపదను ఎలా ఆదా చేస్తారు, పెట్టుబడి పెడతారు, నిర్మించుకుంటారో మారుస్తుంది. వెల్తీ ఢిల్లీ బ్రాంచ్ జూలై 2023లో ప్రారంభమైంది. అప్పటి నుండి 500 మందికి పైగా భాగస్వాములను చేర్చుకుంది. ఢిల్లీ, ఫరీదాబాద్ అంతటా పది మంది సభ్యుల బృందంతో ఈ బ్రాంచ్ ఇప్పుడు దాదాపు ఏడు వేల మంది కస్టమర్లకు సేవలందిస్తోంది. మ్యూచువల్ ఫండ్ ఏయూఎం 75 లక్షల కోట్లు, భారతదేశ సంపద నిర్వహణ మార్కెట్ ఎఫ్‌వై29 నాటికి 200 లక్షల కోట్లకు రెట్టింపు అవుతుందని అంచనా వేయడంతో, స్వతంత్ర ఎంఎఫ్డీ రిటైల్ సంపద పరిశ్రమకు వెన్నెముక, వృద్ధి ఇంజిన్‌గా మారాయి. ఈ సందర్భంగా వెల్తీ సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ రిలేషన్‌షిప్ మేనేజర్లు, మాజీ బ్యాంకర్లు, ఫైనాన్స్ నిపుణులు స్వతంత్ర పద్ధతులను నిర్మించడానికి సంప్రదాయ పాత్రలను వదిలివేస్తున్నట్లు చూస్తున్నామన్నారు. ఈ నిపుణులు నిజమైన సంపద వ్యవస్థాపకులుగా మారుతున్నారన్నారు. భారతీయ కుటుంబాలలో 15 శాతం కంటే తక్కువ మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భారతీయ ఈక్విటీ మార్కెట్‌తో పరిచయం ఉందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే మార్గంలో పయనిస్తున్నందున ఈ సంఖ్య 60 శాతానికి దగ్గరగా వెళ్లి అభివృద్ధి చెందిన మార్కెట్‌లతో సమానమవుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా...

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(వుదయం ప్రతినిధి), 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారంలో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యూ జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యూ జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్, ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ మూరు లకు అభిషేకాలు...

## శ్రీ చక్రార్చన సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం కుంకుమార్చన...







కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయి రామా దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా తేదీ 27 11 2025 గురువారం నుండి మొదలుకొని తేదీ నాలుగో 12 2025 గురువారం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది

ఇందులో భాగంగా తేదీ 28 11 2025 శుక్రవారం ఉదయం 9 గంటలకు నిత్య మండపారాధన దత్త పారాయణ హోమం ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు శ్రీ చక్రార్చన సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం కుంకుమార్చన మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయినాథుని విశేష హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించి సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం కుంకుమార్చన వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే కాంతరెడ్డి అర్చక బృందం తెలిపారు

## టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి



మహబూబ్ నగర్ 28 నవంబర్ (వుదయం ప్రతినిధి )

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను https://play.google.com/store/apps/details idRcom.cgg.gov.in.te_poll_telugu లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించ రు

## పత్తి కొనుగోలు పై రైతులకు సూచన.



మహబూబ్ నగర్ నవంబర్ 28 (వుదయం ప్రతి నిధి)

అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ శుక్రవారం మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో గల పత్తి మిల్లు ను సందర్శించారు. అక్కడ రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సీసీఐ లో పత్తి అమ్ముకొనుటకు ఎకరాకు 7 క్వింటాలు అనుమతి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో 7 క్వింటాల్ ల కన్నా అధికంగా దిగుబడి వచ్చినట్లయితే అ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర ఎంతైతే దిగుబడి వచ్చినదో అంతకు "దిగుబడి పత్రం "ను తీసుకొని సీసీఐ లో తమ పత్తి పంటను అమ్ముకోవచ్చని అని అదనపు కలెక్టర్ రెవెన్యూ రైతులకు వివరించడం జరిగింది.

## జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో విద్యా భారతి విద్యార్థుల ప్రతిభ



వుదయం, నవంబర్28 (బెల్లంపల్లి ప్రతినిధి) మంచిర్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో విద్యా భారతి ఉన్నత పాఠశాలకు చెందిన పి. వినయ్ ప్రాజెక్టు ప్రదర్శన జూనియర్ విభాగంలో "నీటిని పొదుపు చేయడం" అనే అంశంలో తన ఉత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని మరియు సీనియర్ విభాగంలో ఇ శాన్వి లక్మి "ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం" అనే అంశంతో రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ అకడమిక్ డైరెక్టర్ సురభి సౌమ్య, ప్రిన్సిపల్ సరోజిని విద్యార్థులను సైన్స్ విభాగం ఉపాధ్యాయులను అభినందించారు జరిగింది. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీ సురభి శరత్ కుమార్ అకడమిక్ డైరెక్టర్ సురభి సౌమ్య ప్రిన్సిపల్ సరోజిని విద్యార్థులను సైన్స్ విభాగం ఉపాధ్యాయులను అభినందించారు.

## తొలి విడతలో దాఖలైన నామినేషన్లు

లక్షెట్టిపేట, నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మండలంలో తొలి విడతలో ఎన్నికలు జరిగే 18 గ్రామపంచాయతీలు, 160 వార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందుకోసం 6 కేంద్రాలను అందుబాటులో ఉంచగా మండలంలో 60 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సర్పంచ్ స్థానాలకు 24 మంది, వార్డులకు 36 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఈ నెల 29 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. 30న వీటి పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 3 వరకు ఉపసంహారణ గడువు. అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు, సర్పంచి ఫలితాలు వెల్లడిస్తారు

## పిల్లిగుండ్ల కాలనీలో త్రాగునీటి కొరత



గద్వాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో గత ఐదు రోజులుగా కాలనీ ప్రజలకు త్రాగటానికి మిషన్ భగీరథ త్రాగునీళ్లు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల దగ్గరకు ఎన్నోసార్లు కాలనీ సమస్యలను పరిష్కరించండి అని తెలిపిన ఫలితం శూన్యం. గత ఐదు రోజులుగా త్రాగటానికి మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదు ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన వారు పట్టించుకోవట్లేదని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. పట్టణంలో ఇలాంటి సమస్య ఏర్పడితే మరుసటి రోజే సమస్యను పరిష్కరిస్తారు. కానీ ఈ కాలనీ పై ఎందుకంత చిన్నచూపు. రోడ్డు సౌకర్యం లేదు నీరు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలి ఎలా తెచ్చుకోవాలి. ఇక్కడ ఎవరు అడిగే నాధుడు లేడు. మా కాలనీలో ఎన్నో సమస్యలు ఉన్నాయని తెలిపిన ప్రయో జనం శూన్యం. కనీసం త్రాగడానికి నీరు అన్నా వదులుతారు అనుకుంటే నీళ్లు కూడా వదలట లేదు. జోగులాంబ గద్వాల జిల్లా లో ఓ కలెక్టర్ కార్యాలయం ఉన్న పట్టణంలోనే త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్న కూడా జిల్లాలో ఉన్న కలెక్టర్ దృష్టికి ఎన్నోసార్లు త్రాగడానికి నీళ్లు రావట్లేదని మీడియా ద్వారా తీసుకువెళ్లిన సంబంధిత అధికారులపై చర్య ఎందుకు తీసుకోవట్లేదు అని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా వారు పని చేయిస్తూనే ఉన్నాము తొందర్లోనే మీ కాలనీలోకి నిలువదళతా మని కమిషనర్ జానకిరామ్ తెలిపారు.

## డీసీసీ చైర్మైన్‌కు స్వాగం పలికిన పార్టీ నాయకులు



నిజాంసాగర్, నవంబర్ 28(వుదయం ప్రతినిధి): .కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత ఏలే మల్లికార్జున్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుతో కలిసి మొదటిసారి శుక్రవారం జుక్కల్ నియోజకవర్గానికి విచ్చేశారు. జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నర్సింగ్ రావు పల్లి సర్కిల్ దగ్గర ఘన స్వాగతం పలికారు. నర్సింగ్ రావు పల్లి సర్కిల్ నుండి పిట్లం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తల జేజేలు, అభిమానుల కేరింతలు, టపాసుల మోతలు, డీజే పాటలు, డప్పు చప్పుళ్ల నడుమ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ ర్యాలీతో బయలుదేరి మార్గమధ్యలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారికి సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా. వేదిక మీద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. డీసీసీ నియామక ప్రక్రియ మొదలయిన నాటి నుండి తనకు మద్దతు ఇచ్చి అండగా నిలిచి సంపూర్ణ సహకారం అందించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అని అన్నారు. అధిష్టానం తన మీద విశ్వాసం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులుగా ఏలే మల్లికార్జున్ గారిని నియమించబడటం జుక్కల్ నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. ఒక సామాన్య కార్యకర్త జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు, గౌరవం లభిస్తుందని చెప్పడానికి మల్లికార్జున్ గారి నియామకమే గొప్ప ఉదాహరణ అని చెప్పారు. మల్లికార్జున్ గారు నిబద్ధత కలిగిన నాయకుడు అని,ఆయన సారథ్యంలో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జుక్కల్ నియోజకవర్గానికి ఇంతటి ప్రాధాన్యత ఇచ్చినందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇద్దామని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ ఇంటికి చేరవేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సన్మాన సభకు నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు

**మండల వ్యవసాయ అధికారి వసంతరావు**



జగదేవపూర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుంది అనిమండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు.సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు వరి కొయ్యలను కాల్చకుండా అవగాహన కల్పిస్తూ పలుసూచనలు చేశారు. వరి కొయ్యలను కాల్చడం వల ఎన్నో నష్టాలు

వరి కోయలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. దిగుబడి తగ్గిపోతుంది. పంటలకు అవసరమయ్యే పోషకాలు దెబ్బతింటాయి అని మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో ఉండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని అన్నారు. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. భూమిలో కలియ పన్నితేఎన్నో ప్రయోజనాలు

వరి కొయ్యలు నెలలో కలియదండటం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దూకి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మునిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, ఎకరాకు దాదాపు టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు రెండు శాతం నత్రజని నాలుగు శాతం పాస్ఫరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు, మ్యాంగనీస్, ఇనుము మరియు క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయన్నారు. అలాగే భూమి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలయదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరతాయని పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి తర్వాత ఎకరారకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లాలి. దీనితో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాలు స్థాయిని పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణమూర్తి, వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు షాదుల్లా మరియు రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ విజయేంది రా బోయి



మహబూబ్ నగర్ నవంబర్28 (వుదయం ప్రతినిధి) : పంచాయతీ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ప్రతి అధికారి విధి అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం,మధ్యాహ్నం స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించినా ప్రతిసారి కొత్త సవాళ్లు ఎదురవుతాయని, అందువల్ల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఏ పార్టీకి గాని, ఏ అభ్యర్థికి గాని పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీలను సందర్శించి, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన శిక్షణ అందించాలని సూచించారు. అదేవిధంగా మండల స్థాయిలో పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ సామగ్రిని స్వీకరించి తనిఖీ చేసి, సిబ్బందికి సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, ప్రతి వార్డులో వాస్తవ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపును నిబంధనల ప్రకారం నిర్వహించి ఫలితాలను ప్రకటించాలని, అనంతరం ఉప సర్పంచి ఎన్నికను గ్రామపంచాయతీ ప్రత్యేక సమావేశంలో పకడ్బందీగా పూర్తిచేయాలని సూచించారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి,ట్రైనీ జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి నికిత, డి ఎల్ పి ఓ రామ్మోహన్, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, రతంగపాణిరెడ్డి, పాండురంగ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహంతో సామాజిక సమానత్వానికి బలమైన సందేశం

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ నగరానికి చెందిన పాత తోటకు చెందిన ప్రసన్నకుమార్ సుభాష్‌నగర్‌కు చెందిన అక్షిత కులాంతర ప్రేమ వివాహం చేసుకుని సమాజానికి స్ఫూర్తిదాయకమైన అడుగు వేశారు. వారి ఈ సాహసోపేత నిర్ణయాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ప్రోత్సాహక చెక్కును మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాల మధ్య ఉన్న భేదాలను తొలగించి సమానత, సహజీవనం, సోదరభావాలను పెంపొందించే దిశగా ఇలాంటి కులాంతర వివాహాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న ఈ తరహా చర్యలు సమాజంలో సమానత్వ భావనను బలపరచడమే కాకుండా, భావి తరాలకు మంచి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రసన్నకుమార్ %-% అక్షిత దంపతులు ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవంతో ఆదర్శ దాంపత్య జీవితాన్ని గడపాలని, వారి జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఎమ్మెల్యే హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, ఎవ్వడబ్ల్యూఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాలను తనిఖీ చేయాలి

**ములుగు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ పరిశీలన**


**ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హైమావతి**



గజ్వేల్, 28 నవంబర్ (వుదయం ప్రతినిధి) : సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. ఈ రోజు ఇప్పటివరకు 96 వాహనాల తనికి చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. తనికి రిజిస్టర్ లో సంతకం చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని మొత్తం ప్రక్రియ వీడియో లో తియ్యాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని శిబిర అధికారులను ఆదేశించారు. శిబిరం వలన ట్రాఫిక్ జామ్ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న తిమ్మాపూర్ క్లస్టర్ లో తునికిబొల్లారం, చిన్న తిమ్మాపూర్, జప్తి సింగయపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏం పి డి ఓ కలెక్టర్ కి తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతిదీ క్లుప్తంగా తెలపాలి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. నిన్నటి రోజు నామినేషన్ వివరాలు పరిశీలించారు. ప్రతి రోజు టి పోల్ లో వివరాలు అప్డేట్ చెయ్యాలి. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పరిశీలన

**ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి**



గజ్వేల్ 28 నవంబర్ (వుదయం ప్రతినిధి) నుండి 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోశుక్రవారం రిమ్మనుగూడ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిమ్మనుగూడ క్లస్టర్ లో రిమ్మనుగూడ, బూరుగుపల్లి, కొడకండ్ల గ్రామాల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల నియమావళిని పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ ఓ లను ఆదేశించారు. అభ్యర్థి గ్రామపంచాయతీ లోకి వచ్చిన సమయం సైతం రికార్డు లో నోట్ చేసుకోవాలని సాయంత్రం 5 గంటల లోపు ఎంతమంది నామినీలు లైన్ లో ఉంటే వారికి మాత్రమే పత్రాలు స్వీకరించాలని 5 గంటలు దాటిన తర్వాత వచ్చిన అభ్యర్థులను అనుమతించకూడదని అధికారులకు సూచించారు. నామిని అభ్యర్థి వివరాలు క్షుణ్ణంగా చెక్ చేశాకే స్లిప్ అందజేయ్యాలనీ ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్ డెస్క్ లో తెలపాలని తెలిపారు. క్లస్టర్ చుట్టూ 144 సెక్షన్ అమలు చేస్తూ 100 మీటర్లలోపు నామినేషన్ అభ్యర్థి తో మరొక ఇద్దరికీ మాత్రమే లోనికి అనుమతించాలని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులు ఆదేశించారు.